# పోలింగ్‌కు సర్వం సిద్ధం

◆ ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం ◆ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

◆ ఆకట్టుకుంటున్న మోడల్ పోలింగ్ స్టేషన్లు




మూసాపేట జెడ్పీహెచ్ఎస్‌లో ముస్తాబు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్



భూత్పూర్‌లో 6వ బూత్‌లోకి వస్తున్న అధికారులు



మదనాపురం పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో నాగేంద్రం

కొత్తకోట, నవంబర్ 29: అసెంబ్లీ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను సర్వం సిద్ధం చేశారు. గురువారం మండల వ్యాప్తంగా 60 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో 51,352 ఓటర్లు ఉన్నారు. 25,556 మంది పురుషులు, 25,796 మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును విని యోగించుకోనున్నారు. పట్టణంలో 20 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 16,708 ఓటర్లు ఉన్నారు. కాగా ఒక డీఎస్పీ, ఒక సీఐ, ఇద్దరు ఎస్సైలు, 135 పోలీస్ సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహిస్తు న్నట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. అలాగే పోలింగ్ నిర్వహణ కోసం 480 మంది అధికారులు విధులు నిర్వ హించనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్ సౌకర్యం, మంచినీటితో పాటు వృద్ధులు ఓటు వేసేందుకు సౌకర్యాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవాంఛనీయ ఘటనలు జరగ కుండా 144వ సెక్షన్ విధించినట్లు తెలిపారు.



అడ్డాకులలో ముస్తాబు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్ వద్ద సిబ్బంది



కొత్తకోటలో బ్యాలెట్ బాక్సులు తీసుకెళ్తున్న సిబ్బంది

### ఏర్పాట్లు పూర్తి

దేవరకద్ర, నవంబర్ 29: అసెంబ్లీ ఎన్నికలను పురస్క రించుకొని నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి నటరాజ్, సహాయ ఎన్నికల అధికారి బ్రహ్మంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 289 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతోపాటు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, బాత్‌రూంలు తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని పేర్కొన్నారు.

### అసెంబ్లీ ఎన్నికలకు వేళాయే..

మదనాపురం, నవంబర్ 29: అసెంబ్లీ ఎన్నికలు జరగ నున్న నేపథ్యంలో మదనాపురం మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి 30 పోలింగ్ కేంద్రా లను ఏర్పాటు చేసి నట్లు ఎంపీడీవో నాగేంద్రం బుధ వారం తెలిపారు. దేవరదక్ర నియోజక వర్గానికి సంబంధించి మదనాపురంలో 4, దుప్పల్లి 4, అజ్జకొల్లు 4, కొన్నూరు 3, తిర్మలాయ పల్లి 2, కొత్తపల్లి 1, ద్వార కానగరం 1, కొన్నూరు పెద్ద తాండా 1, నర్సింగాపురం 1, నెలివిడి 1, రామన్ పాడు 1, దంతనూరు 1, గోవిందహళ్లి 1, శంకరమ్మపేట 1 మక్తల్ నియోజకవర్గానికి సంబంధించి గోపన్‌పేట 2, భౌసింగ్‌తండా 1, కరివెనలో 1 పోలింగ్ కేంద్రం మొత్తం 30 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఆయా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు మధ్య ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఓటరు నిర్భయంగా తన ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.




కొత్తకోటలో బ్యాలెట్ బాక్సులు తీసుకెళ్తున్న సిబ్బంది

పొన్నకల్‌లో ఏర్పాట్లు చేసుకుంటున్న సిబ్బంది

### భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, నవంబర్ 29: అసెంబ్లీ ఎన్నికల నిర్వహ ణలో భాగంగా బుధవారం సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు అధికారులు చేరుకున్నట్లు తాసీల్దార్ పులి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. మండల వ్యాప్తంగా 48పోలింగ్ స్టేషన్లు ఉండగా, ఎన్నికల నిర్వహణకు 300మంది అధికా రులు, సిబ్బంది విధులను నిర్వహిస్తున్నట్లు పేర్కొ న్నారు. వీరందరికీ అన్నిరకాల వసతులు కల్పించినట్లు తెలిపారు. మండలంలోని 37,834మంది ఓటర్లు తమ ఓటుహక్కును విని యోగించుకోనున్నట్లు వివరించారు. ఎక్కడ ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా అదనపు బలగాలు ఉన్నట్లు తెలి పారు. మండల ప్రజలందరూ తమ ఓటును శాంతియుత వాతావ రణలో వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఓటెయ్యాలంటే గుర్తింపు కార్డు తప్పనిసరి

మూసాపేట, నవంబర్ 29: ఓటు వేసే సమయం ఆసన్నమైంది. బతుకుదెరువు కోసం దేశంలో ఎక్కడ ఉన్నా.. ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి తప్పని సరిగా స్థానిక ప్రాంతాలకు ఓటర్లు వస్తుంటారు. కానీ ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రానికి వెళ్లే సమయంలో గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకెళ్లాలని అధికారులు చెబుతు న్నారు. గురువారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల లోగా పోలింగ్ కేంద్రం గేటులోపలికి అనుమతి ఇస్తారు. ఎన్నికల సిబ్బంది అందించిన ఓటరు చీటీ తోపాటు తప్పని సరిగా కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించిన ఓటరుకార్డు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, పాస్‌పోర్ట్, ఉపాధి హామీ జాబ్‌కార్డు, ఆర్‌బీఐ జారీ చేసిన స్మార్ట్‌కార్డు, పింఛన్ మంజూరు పత్రం. దివ్యాంగుల గుర్తింపు కార్డు, ఫొటో ఉన్న పోస్టాఫీసు, బ్యాంకు ఖాతాబుక్కులు, కార్మిక శాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్‌కార్డు, ప్రభుత్వ రంగ సంస్థలు, లిమిటెడ్ కంపెనీల ఉద్యోగ గుర్తింపు కార్డు ఏదైనా ఒకటి తీసుకెళ్లాలి. ఓటరు స్లీప్ అందకుంటే ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకునే వేసలు బాటు కూడా ఉంది. కావున ఓటరు చీటీతోపాటు, గుర్తింపు కార్డును తప్పని సరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని చెబుతున్నారు.

## ఆటో-బైక్ ఢీ: పలువురికి గాయాలు

మదనాపురం, నవంబర్ 29: ఎదురెదు రుగా వస్తున్న ప్యాసింజర్ ఆటో–బైక్ ఢీకొ నడంతో పలువురికి గాయాలైన ఘటన బుధవారం సాయంత్రం మండలంలోని నెలివిడి స్టేజీ సమీపంలో చోటుచేసుకు న్నది. స్థానికుల కథనం ప్రకారం.. అసెంబ్లీ ఎన్నిల సందర్భంగా బొగ్గులోనితండాకు చెందిన దంపతులు తమ ఇద్దరు పిల్లలతో కలిసి వనపర్తి రాజనగరం నుంచి సొంత గ్రామానికి బైక్‌పై వెళ్తుండగా, కొత్తకోట మండలం నిర్వెన్‌కు చెందిన ఆటో డ్రైవర్ కొత్తపల్లి నుంచి వెళ్తున్నాడు. ఈ క్రమంలో నెలివిడి శివారులో బైక్ నడిపే వ్యక్తి నేరుగా ఆటోకి తగలడంతో ప్రమాదం సంభవిం చిందని తెలిపారు. ఈ ప్రమాదంలో చిన్నా రులతోపాటు బైక్‌పై వెళ్తున్న భార్యభర్తలకు గాయాలు కాగా, స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌లో వనపర్తి ఏరియా దవఖా నకు తరలించారు. ప్రమాద సఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై మురళి తెలిపారు.



రోడ్డుప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు

## ఓటరు ఎటువైపు..?

◆ దేవరకద్రలో 2,35,154 మంది ఓటర్లు

◆ మహిళా ఓటర్లే అధికం ◆ ఓటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

మూసాపేట, నవంబర్ 29: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఓటరు నాడి ఎటు వైపు ఉందోనని తెలుసుకోవడానికి అభ్యర్థులతోపాటు ఆ పార్టీల నాయకులు, వారి ప్రతిని ధులు 20రోజల నుంచి తలమునకలు చేసుకున్నారు. సర్వేలతోపాటు ఇంటింటి ప్రచారంలోనూ ఓటరు ఎటు వైపు ఉన్నాడో తెలుసుకోవడానికి పడని పాట్లు లేవు. మరికొద్ది గంటల్లో ఆ ఓటరు ఎవరి గీతను ఏవిధంగా రాయనున్నారనే ముక్కోటి ప్రశ్నలకు ముగింపు పలక నుంది. దేవరదక్ర నియోజకవర్గంలోని 9మండలాల్లో మొత్తం 289 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 2,35,154 మంది ఓటర్లు ఉన్నారు. అందులో మహిళా ఓటర్లే ఎక్కువ మంది ఉన్నారు. 1,18,031 మంది మహిళలు ఉండగా, 1,17,123 మంది పురుషులు ఉన్నారు. మండలాల వారీగా ఓటరు సంఖ్యను పరిశీలిస్తే దేవర కద్ర నియోజకవర్గ కేంద్రంలో 35,532 మంది ఓటర్లు ఉన్నారు. కొత్తకోటలో 51,352 మంది, చిన్నచింతకుం టలో 29,817 మంది, అడ్డాకులలో 20,109 మంది, భూత్పూర్‌లో 37,834 మంది, కౌకుంట్లలో 16,586 మంది, మదనాపూర్‌లో 20,406 మంది, మూసాపే టలో 19,658 మంది, మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని గాజులపేటలో 3,858 మంది ఓటర్లు ఉన్నారు. పార్టీల ప్రతిధినులు, అధికారులు ఓటింగ్ శాతం పెంచడం కోసం ప్రయత్నిస్తున్నారు. ఓటు వేసిన ఓటరు ఎటు వైపు మద్దతూ పలుకుతాడో డిసెంబర్ 3వ తేదీన కౌంటింగ్‌లో తెలబోతుంది. కానీ ఓటు వేసే సమ యానికి ఓటరును ఆకర్షించి తమ వైపు మలుపుకోవా లని ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు ఉన్నారు.

### ఏర్పాట్లు పూర్తి..

నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు సాఫీగా నిర్వహిం చేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేశారు. అదేవిధంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుంది కాబట్టి పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు ఏ పార్టీల నాయకులు కూడా రాకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.



మూసాపేట జెడ్పీహెచ్ఎస్‌లో ముస్తాబు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్ అధికారిణి